# కథానాయకుడు

**'కనక్ ప్రవాసి'**

నా పేరు చిన్న గుమాస్తా. అందరికీ నేను చిన్న గుమాస్తానే. దీనికంతకీ మా నాన్నే కారణం. అంతా మా నాన్న చేసిందే. ఆ పేరుతో పిలిపించుకోవడం నాకెప్పుడూ ఇష్టంవుండదు. నా పేరు ఎవరికీ తెలీదు. నేను చిన్నతనంనుంచీ ఏ పనిచేయకూడదని బిగ్గరగా నిశ్చయించుకుంటూవచ్చానో, ఆ పనే నాకు ఇష్టం లేకపోయినా, నా అంతట నేనుగా తు.చ. తప్పకుండా వేళకి హాజరై చేస్తున్నాను. లేకపోతే ఉద్యోగం కాస్తా ఊడలాక్కుంటారేమో అని భయం. తిండికోసం బట్టకోసం కట్టుకొన్న భార్యాబిడ్డలకోసం నలుగురిలో నూ హీనపడకుండా నిలబడడంకోసం ఈ ఉద్యోగం చేస్తున్నాను. ఇందులో ఏ పుణ్యమూ, పురుషార్థమూ లేని మాట వాస్తవమని త్రికరణశుద్ధిగా మీ అందరిముందూ మనస్ఫూర్తిగా చెబుతున్నాను. నాకు తెలుసు ఈ వైభవంకోసమే మీరంతా ఎదురు చూస్తున్నారని!

నేను మా నాన్న మాట కాదని ఏదో గొప్ప ఉద్యోగం వెలిగిద్దామనుకోలేదు. మా నాన్న గుమాస్తాయే. నేనూ గుమాస్తానే. మా అబ్బాయికీ పెద్దఉద్యోగం చేయాలనే ఆశవుంటుంది. ఉండడంలో తప్పు లేదు. కాని అది ఎట్లానూ సాధ్యపడక పోవడం నిజం. నాకూ వాడు గొప్పహోదాలో వుండాలని వుంటుంది. ఏ తండ్రి తన కొడుకు గొప్పవాడు కావాలని కోరుకోడు గనక? మా అబ్బాయికీ గుమాస్తాగిరీ అంటే అసహ్యమే. పోషించేవాడిని నేను గనక, వాడికింకా రెక్కలురాలేదు గనక, నామీదే ఆధారపడిఉన్నాడు కాని లేకపోతే ఏనాడో లేచిపోయి వుండేవాడే నేను చేసే ఈ గుమాస్తా ఉద్యోగానికి. వాడు నాదగ్గర ముళ్ళమీద ఉన్నట్టే ఉన్నాడు. కానీ వాడికి తెలియడంలేదు. కొద్దిరోజుల్లో ఇదే ఉద్యోగం చాలునను కొని దీనికే తనూ ఎగబడతాడు. అందుకే వాడిని పైకి చదివించే ఉద్దేశమూ లేదు. తాహతూ లేదు. ఎట్లాగూ వాడు గౌరవనీయులు, ఏలికవారైన శ్రీసర్కారువారి నౌకరీ చేసికొంటూ పెళ్ళాంపిల్లలని పోషించుకుంటే చాలదూ? అంతకంటె ఆశ కూడదు. ఆశకు అంతేమిటి?—

అందరూ పెద్ద ఉద్యోగాల కెగబడే వాళ్ళైతే చిన్న ఉద్యోగాలు చూసే వాళ్ళెవరూ! ఏదో అట్లా ఎగబడడమే మంచిది! మావాడికి చప్పున చిన్న ఉద్యోగం దొరికితీరుతుంది. వాడికీ పెళ్ళవుతుంది. మరో గుమాస్తాకి ఎక్కడో ఈపాటికి ఆడపిల్ల పుట్టేవుంటుంది. పుట్టకుండా వుండదు. వాడికీ ఆడపిల్లల కొరత వుండదు. నిజానికి ఇంటి అందం ఆడపిల్లలతోటే - పెళ్ళిళ్ళు చేయలేక అట్లా నిరసనగా వుంటాం కాని, ఆడపిల్ల అంటే లక్ష్మీదేవేకదూ! మా వాడి పిల్లల పెళ్ళిళ్ళనాటికి ఇంతలేసి కట్నాలు వుండవు. అప్పటికి ప్రపంచం చాలా మారుతుంది. కట్నాల నిషేధంబిల్లు తప్పక వచ్చి తీరుతుంది. కాదనుకోవడానికి వీల్లేదు. ఫరవాలేదు మావాడి బ్రతుకు మావాడు ఎట్లానూ బ్రతకగలడు. ఆ ధైర్యం నాకుంది.

మా నాన్న నన్ను ఎప్పుడూ పూర్తి పేరుతో పిలవలేదు. అమ్మకూడ అంతే. అందరూ ఆడపిల్లలే పుట్టుకొస్తూవుండడంచేత (గుమాస్తా సహజగుణం), మగపిల్లవాడు కనక పుడితే 'ఫలానా దేముడి' పేరు పెడదామనుకొన్నాడట. తీరా పుట్టాక పూర్తిగా దేముడిపేరు పెట్టడం ఇష్టంలేకపోయింది. అందుచేత సగం దేముడిపేరు, మిగిలిన సగం మా తాతయ్యపేరు చేర్చి తన సంతృప్తిని వెళ్ళబుచ్చాడుట. మావాడు కలక్టరీ చేస్తాడనో, గవర్నరీ వెలిగిస్తాడనో నేను పుట్టనిక్రితంనుంచీ సర్వసాధారణంగా గుమాస్తా ఆశలు, కలలు కనివుండేవాడు. దేవుడిపేరు పెడతానని దేముడికి ఆశ కల్పించే వాగ్దానం ఒకటి చేసి మా నాన్న తద్భిన్నంగా మా తాతపేరుమీద అత్యంత శ్రద్ధవహించి దేముడిని తక్కువ చేయడంవల్ల, నామీద మా నాన్న ఆశలకు ఆ దేముడే అంతరాయం కలిగించి వుండాలని నాకు నమ్మకం. లేకపోతే మా నాన్న ఆశించినట్లు, ఏ గవర్నరునో అయి, నా నిజనామంతో, ఖంగున మీలో మ్రోగక పోయేవాడినా?


## బోనోమింట్
## చ్యూయింగ్ గమ్-విరేచనకారి




బోనోమింట్. మెల్లగా పనిచేసినా. ప్రేగులను మాత్రం పూర్తిగా పరిసుభ్రంచేస్తుంది. ప్రేగుల్లో పట్టుబట్టినట్టుకాని. మరియింకేవిధమైన. బాధను కాని కలిగించదు. పెద్దలు. పిన్నలూకూడా బోనోమింట్ చ్యూయింగ్ గమ్ ని నిస్సంకోచంగా వాడవచ్చునని మాసలహా.

2, 6, 16, బిళ్లలుగల పేకట్లలో దొరకును.

ఏజెంట్లు:
ఓరియంటల్ మెర్కంటైల్ ఏజన్సీ, 99-A, అర్మేనియన్ వీధి, మద్రాసు—1.

# ★ కథానాయకుడు ★

ఏ తప్పు మా నాన్న దేముడిపట్ల చేశాడనుకుంటున్నానో అదే నేనూ మా కుర్రాడిపట్ల కూడ అనుకోకుండా చేశాను. మా నాన్న కొంచంతోటే సరిపెట్టి వదిలాడు. నేను చాలా కోరికలు చూపెట్టాను! అందుకే దేముడికి నేనంటే మండుతూ వుండాలి! ఇంతా చేసి నాన్న నన్నెప్పుడూ పూర్తి పేరుతో పిలవలేదు. మా అమ్మ కూడ 'బాబీ' అనే పిలిచేది ఒట్టుపెట్టినట్లు. ఒక్కసారీ పొరపాటునకూడ పూర్తి పేరుతో పిలిచేదికాదు. ఎందుకంటే నా పేరులో మా తాతయ్య పేరుకూడా వుందని భయం. మా నాన్నకూడ తండ్రిపేరును ఉచ్చరించటానికి ఎందుకో విముఖుడుగా వుండేవాడు. మా అమ్మ నిర్భయంగా మావగారిపేరును ఉచ్చరించటానికి ఎంత దన్ను ఉండాలని? తమ్ముళ్ళు, చెల్లెళ్లు, నా పేరెట్టి పిలుస్తుంటే - "ఆ బొడ్డుకోసి పిలవడమేమిటి! అన్నయ్యా అని పిలవలేరూ" అని ఇంటెల్లిపాదీ వాళ్ళమీద విరుచుకుపడేవారు. మా అక్కయ్యలు నన్ను పేరు చివర 'గా' తగిలించి పిలిచేవాళ్లు అసహ్యంగా. అప్పట్లో నేను అన్నీ ఎంత సహనంతో భరించి ఊరుకున్నదీ ఇప్పుడు తెలుస్తూంది. స్కూల్లో కుర్రాళ్లు నా కింకోపేరు పెట్టి పిలుస్తూండేవారు. మా క్లాసు టీచర్లకు నేను జీవితాంతం కృతజ్ఞత తెలుపుకుంటూనే వుంటాను. ఎక్కడైనా నా పేరుకు సంపూర్ణమైన (నా దృష్టిలో) నిజమైన గౌరవం దక్కిందంటే; అది అప్పట్లో క్లాస్ టీచర్లదగ్గరా, తరువాత వందా రెండువందలూ అప్పిచ్చే వాళ్ళదగ్గరా, (ప్రామిసరీ నోటులో) అని చెప్పుకోగలుగుతున్నా. కానీ స్కూలు ఫైనల్లో కొచ్చేసరికి ఒక తిక్క లెక్కల మాస్టరు వచ్చి ఒక్కసారి పాతపద్ధతికి స్వస్తి చెప్పాడు. ప్రారంభంలో ఇంతంత పేర్లేమిటని విడిపించేవాడు. తరువాత, తరువాత పేర్లు కుదించుకోమనేవాడు. తానుగా పూనుకొని ఎటెండెన్సు పిలిచేటప్పుడు అందరినీ, కుదించి పిలిచి, మామీద ఉండే తన కసిని (తృప్తిని) సాధించుకొనేవాడు.

రు. 1-14-0 లు మాత్రమే పెట్టుబడి పెట్టి
రు. 1024/-లు సంపాదించండి
ప్రాస్పెక్టసుకు అ. 2/-ల పోస్టేజితో వ్రాయండి:
ఇండియన్ నేషనల్ పాలిసీ కంపెనీ
(Money Circulating Scheme)
పో. బా. నం. 889        జి. పి. ఓ. కలకత్తా 1,
స్థాపితము — 1935
ఇండియాలో ఇటువంటి కంపెనీలలో ఇదే మొదటిది. స్థాపింపబడినప్పటినుండీ ఈ కంపెనీ ఎక్కువ పేరు ప్రఖ్యాతులతో ప్రజలకు సేవ చేయుచున్నది.




అప్పట్లో నాకు ఆయనమీద మహాకోపంగా వుండేది. అయినా నన్నొక్కడినే అట్లా కించపరచటల్లేదని, క్లాసందరికీ జరిగే సన్మానమేనని – అందరిలోనూ, నేనొకడిగా భావించుకుని సంతృప్తిపడేవాడిని. నాకు స్కూలులో కూడ ఏ విధమైన పేరు ప్రఖ్యాతులూ లేవు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది. నేను పరిమళించే పువ్వును కాదుగా. నాలోది గుమాస్తా రక్తం. నేను గుమాస్తా వాసన కొడతాను.

స్కూలుఫైనలు అయిన తరువాత ఊరికే కూర్చోనని, ఏదో చదవడమో, ఉద్యోగంలో చేరడమో జరుగుతుందని మాత్రమే నాకు తెలుసు. కాని ఖచ్చితమైన గుమాస్తాగా నన్ను నేనెప్పుడూ ఊహించుకోలేదు. ఆ లెక్కల మాష్టారు, పాపం; చచ్చి ఏ లోకాన ఉన్నాడో మహానుభావుడు "స్కూలుఫైనలు తరవాత ఏం చేస్తావని" నన్ను అడగడం పోయి, "ఏదో గుమాస్తా ఉద్యోగం చూసుకో – పెద్ద చదువుల్లో మాత్రం ఏముంది గనక – పెద్ద ఎత్తులకు పోకు. ఐదు వేళ్ళూ నోట్లోకి పోయేటట్లైతే చాలు–అదృష్టముండాలి కాని పెద్దచదువులేం చేస్తాయని" అన్నాడు ఆయనే ముందుగా. ఆయన చెప్పింది చాలా న్యాయమైనది. ఆయన చెప్పినట్లు అదృష్టమనేది ఉండాలి. అది అందరికీ లభ్యమైతే ఇక కావలసిందేమిటి?

నేను బుద్ధిమంతుడననీ, తెలివైనవాడిననీ ధైర్యంగా చెప్పుకోడానికి ఎంతమాత్రం జంకను. స్కూలుఫైనలు మొదటి ఛాన్సులోనే ఆ కాసిన్ని సర్వీస్ కమిషన్ మార్కులు తెచ్చుకోగలిగానూ అంటే అది నాబుద్ధిగా చదువుకోటాన్ని స్వంత తెలివిని తప్పించి, వేరు కాదని మీకు తెలియదా! ఎస్. ఎస్. ఎల్. సి. రిజల్టు వచ్చాక మా నాన్న ఒకటే అడిగాడు "సర్వీస్ కమిషన్ పరీక్షకి సరిపోయే మార్కులు వచ్చాయా" అని—అప్పుడే ఆ ప్రశ్నను బట్టి నిశ్చయించుకున్నాను నాన్నకు నన్ను పైకి చదివించే ఉద్దేశం ఎంతమాత్రమూ లేదని. ఆ ఉద్దేశమే ఉన్నట్లయితే నన్ను ఇలా గుమాస్తాగా పిలిచే అవకాశం మీకుండునా? నేడీ అవకాశం కల్పించడానికి ఆనాడు మీకోసం మా నాన్న నన్ను తయారుచేశాడు. ఆయనకు "వచ్చాయి" అని నానుంచి సమాధానం రాగానే ఉత్సాహం కలిగింది. అయినా ఆయన "ఎట్లాగూ వస్తా యనుకున్నా" అని తేల్చేశాడు. నిజంగా కష్టపడ్డది నేను. ఆయన కామాత్రం సానుభూతి లేకపోతే ఎట్లా?

గుమాస్తాగిరీ సంపాదించుకోవడం ద్వారా నేను మా నాన్నకు కొడుకు నని

పించుకొన్నాను. చిన్నతనంనుంచీ నన్నెరిగిన పెద్దవాళ్లు "ప్రయోజకుడు – బుద్ధిమంతుడూ"—అని ప్రశంసించారు. మావాళ్లు ఆ ప్రశంసను, మా కుటుంబానికే గర్వకారణంగా భావించారు. ఎంత ప్రయోజకుడినీ కాకపోతే నెలకి 80 ఎట్లా సంపాదించ గలుగుతున్నారు. ఎంతటి బుద్ధిమంతుడినీ కాకపోతే మినుగుల్లో మట్టిబెడ్డలా వుంటూ, పేచీ పూచీలు లేకుండా, ఎండకీ వానకీ జడవక, వేళకి ముందే ఆఫీసు మొగంతో పోతూ, వేళదాటిన తర్వాత వస్తూకూడా ఆఫీసుచాకిరిని చంకనెట్టుకొని, ఇంట్లో అవసరాలను వాయిదా వేస్తూ ఆఫీసే సర్వస్వంగా నౌకరి చేసేదెవరు. చాకిరినాది. మంచి పేరులు నా గుమాస్తా సోదరులవి. వాళ్లు తెలివైనవాళ్ళయితే అవుదురుగాక, ఆఫీస్‌వర్కు తమది కానట్లు తిరగడం ఏమంత భావ్యం?

ఒక్క రోజునే కష్టానికి తగిన ఫలం లభిస్తుందా? ఎవడో తన పని చేసిపెట్టానని (దయతల్చి) ఒక అరటిగెల పంపాడు. దాంతో పిల్లలిద్దరికి జ్వరాలు తగిలి వారం రోజులు మంచానపడ్డారు. నా మట్టుకు నాకూ పడలేదు. మొన్న ఎవడో పనిమీద వచ్చి కాఫీహోటల్ కు తీసికెళ్ళి "ఇంతే దగ్గరున్నాయి నాలుగు రూపాయలు" అంటూ నా చేతిలో పెట్టబోయాడు. "అబ్బే! వద్దు! వద్దు!" అన్నాను. లోపల ఆశ ఏడిపిస్తూనేవుంది. అతనిచేత, కాదూ కూడదు అనిపించుకొనే; జేబులో వేసికొంటుంటే దూరంగా కూర్చున్న గుమాస్తాసోదరుడి కంట బడింది. అతని ఏడుపు – నేనేదో వందలూ వేలూ తింటున్నానని! ఖర్మంజాలక తప్పి జారి పుచ్చుకోవడం వాళ్ళకి కన్నెర్ర. వాళ్లు ధైర్యంగా నిలవేసి వసూలుచేస్తుండడం ఫరవాలేదు పాపం!! ఇంతా చేసి సరిగా ఒక్కపూటకి ఇంట్లోకి రాదు.

నేను చిన్న గుమాస్తాని, మా ఆవిడ చిన్న గుమాస్తా పెళ్ళాం; మా అబ్బాయి (గౌరవంగా) చిన్న గుమస్తాగా దబ్బాయి. ఎవరికీ నా పేరు తెలీదు. పేరు ఉండీ లేనివాళ్ళలోనే జమ అవుతున్నాను. ఏధవగోల! షావుకారుకాతాలో కూడ 'చిన్న గుమాస్తా' అనే రాస్తాడు. పేరు అడిగి వ్రాయరాదూ? - నా పూర్తి పేరుతో వీళ్ళకు ఎందుకు సంబంధం లేదో! కాని ఎప్పుడైనా పొరపాటున ఎవరైనా పేరెట్టి పిలిస్తే ఏదో తప్పుచేసినవాడిలా, సిగ్గుపడిపోతాను. అసలు పేరుతో పిలిపించుకొనే గౌరవం ఎన్నాళ్ళకు! అనిపిస్తుంది. ఆప్తబంధువుని చూసినట్టూ, ఖరీదైన సిగరెట్టు కాలుస్తున్నట్టు అనిపిస్తుంది మనస్సుకి – ఆ పేరుకు మొగం వాచిపోయి వట్లు ఎంతో అనురాగం పుట్టుకొస్తుంది.

ఇంతకీ నా అసలుపేరు మీకు తెలియదు. నాపేరు ఏ పత్రికలోనూ అచ్చులో పడే అవకాశం పొరబాటున కూడ లేదు. మరోవిధంగా కీర్తినిపొందే దగ్గరమార్గమూ లేదు. ఇంతకీ నా పేరేమిటే అని?- ఎవరో నన్ను, (చాలామంది) చాలా రోజుల

(౫౯-వ పేజీ చూడండి)

## అంచనాకు అందని ఆటవికులు!

ఆటవికుల జీవిత రీతుల్ని గురించి పరిశోధనలు చేస్తున్న శాస్త్రవేత్త ఒకాయన అడవిలో వుంటూ, అక్కడి కోయవాళ్లతో బాగా పరిచయం చేసుకొన్నాడు. ఆ కోయవాళ్లు కూడా యీయన అంటే ఎంతో గురుభావంతో మెసులు కొంటూ వుండేవారు.

ఇలా వుండగా ఒక రోజున ఏభైఏళ్ల కోయవాడొకడు యీయనదగ్గరకు ఏడుస్తూ వచ్చాడు. 'ఎందుకు ఏడుస్తున్నావ'ని శాస్త్రవేత్త అడిగాడు. 'మానాన్న కొట్టాడ'ని ఆ కోయవాడు సమాధానం చెప్పాడు. 50 ఏళ్ల కొడుకుని పట్టుకొని కొట్టగల తండ్రి వున్నాడంటేనే ఆ శాస్త్రవేత్తకు చాలా అబ్బురం తోచింది. ఆ తండ్రి ఎలా వుంటాడో చూద్దామని బుద్ధిపుట్టి "మీ నాన్నగారిని చూపిస్తావా; మీ యింటికి వస్తాను" అని అడిగాడు.

కోయవాడు ఆయనను తన యింటికి తీసుకుపోయాడు అక్కడ 85 ఏళ్ల ముసలివాడొకడు పారపట్టుకు త్రవ్వుతున్నాడు. అతడికేసి చూపించి 'ఆయనే మా తండ్రి' అని కోయవాడు చెప్పాడు. శాస్త్రవేత్త త్రవ్వుతున్న కోయవాడి దగ్గరకు వెళ్లి పలుకరించి ఆమాటా యీమాటా మాట్లాడుతూ, 'ఇందాక మీ అబ్బాయిని కొట్టారట. అతను ఏడుస్తూ మా యింటికి వచ్చాడ'ని అన్నాడు.

దాంతో ఆ 85 ఏళ్ల వృద్ధుడూ కృద్ధుడై "కొట్టాలా? కొట్టి పాతెయ్యాలా?--యిలాటి పొగరుబోతు కుర్రకుంకని! మా అయ్య వస్తే కూర్చొన్న చోటినుంచీ లేవలేదు; యీ పుండాకోర్!" అన్నాడు.

శాస్త్రవేత్తకు మరీ ఆశ్చర్యం తోచింది. 85 ఏళ్ల వృద్ధుడికి తండ్రి వున్నాడంటే, ఆతని వయస్సు ఎంత వుంటుందో, మనిషి ఎలా వుంటాడో చూడాలని బుద్ధిపుట్టి "ఓహో; అలాగా! నాకు తెలియదులే. అయితే మీ నాన్నగారు యిప్పుడుఎక్కడ వున్నారు?" అని అడిగాడు.

"అదుగో నండీ; ఆ కావిడి మోసుకు వస్తున్న ఆయనే మానాన్న" అన్నాడు ఆ కోయవాడు అటువైపు చూపిస్తూ.

శాస్త్రవేత్త అటు తిరిగి చూస్తే 120 ఏళ్ల వాడొకడు బరువైన కావిడి మోసుకొని చకచకా పోతున్నాడు.

జమీందారుగారి భార్య మట్ట మధ్యాహ్నం వేళ ఆ షాపుకు వచ్చింది. అక్కడ సరుకులు అందించే కుర్రాడిని 'అది తియ్యి' 'ఇది తియ్యి' అని గంటన్నరసేపు వేధించింది. ఇంత తిప్పలూ పెట్టి ఏ సరుకూ కొనకుండా వెళ్లిపోతూ 'అమ్మయ్య! ఇప్పటికి తగ్గింది నా తలకాయనొప్పి' అని తనలో తను అనుకొంటున్నట్లుగా పైకి అన్నది.

"అమ్మా! ఆ తలకాయ నొప్పి ఎక్కడికీ పోలేదు. మిమ్మల్ని వదిలి నన్ను పట్టుకొంది." అని ఆ కుర్రాడు అన్నాడు.

# కష్టార్జితం

(36-వ పేజీ తరువాయి)

కారు. అతనివద్ద శలవు తీసుకొని వెంకయ్య తనపాకకు తిరిగివచ్చాడు.

తెల తెల తెల్లవారింది. వెంకయ్య పనులన్నీ ముగించుకొని, బట్టలు మూటగట్టుకొని, రామయ్యతో "వెళ్లొస్తా నన్నా! మళ్లా ఎల్లుండి కల్లా తిరిగొచ్చేస్తానులే. తోట జాగ్రత!" అంటూ అతనితో చెప్పి తనవూరువైపుకి ప్రయాణమై పోయాడు.

రామయ్య, సూరిగాడు, వెంకయ్య చూపుకు అందకుండా పోయేటంత వరకూ చూశారు!

"పాపం! వెంకయ్యతాత చెట్టు మీది మూట మరిచిపోయి నట్టున్నాడు. జ్ఞాపకం వచ్చినప్పుడు మళ్లీ వచ్చి చూసి మూట కనబడక, ఏడ్చి, ఏడ్చి చస్తాడేమో!" అన్నాడు సూరిగాడు ఎక్కడలేని సానుభూతితో! "ఓస్; యిక నంచి వాడికి దొరకడమే? అది ఎక్కడ దాచానో వాడి బాబుకి గూడ అంతు చిక్కదు." అన్నాడు రామయ్య సగర్వంగా నవ్వుతూ!

"ఎక్కడ దాచావేం?"—ప్రశ్న వేశాడు సూరిగాడు.

"మన యీ పూరిపాకలో అంత డబ్బు దాయగలమట్రా! వెంకయ్యతాత పాక ఎంత గొప్పదో, మనదీ అంతే ననుకో! డబ్బునంచి మన పాకలో పెడ్తే ఎవడైనా తీసుకుపోవచ్చునని, ఆ కనబడే చెట్టుతొఱ్ఱలో నిన్న రాత్రే దాచేశాను." అన్నాడు రామయ్య ఆ చెట్టువంక చూపిస్తూ!

"అరే! చంపేశావ్! నేను తెచ్చిందీ అక్కడ్నించే! ఆ చెట్టు తొఱ్ఱలోనే వెంకయ్యతాత డబ్బు దాచింది! నాతో ముందెందుకు చెప్పలేదు. అయితే 'వెంకయ్యతాత మూటపుచ్చుకొని వెళ్ళిపోయాడన్న మాట" అన్నాడు ముఖం వ్రేళ్లాడేసుకొని సూరిగాడు. రామయ్యకు తేలు కుట్టినట్టయింది. పాకంతా చిందులు త్రొక్కడం మొదలుపెట్టాడు.

వెంకయ్య వూరు చేరుకొని హాయిగా కాలం గడుపుతున్నాడు. ★

# కథానాయకుడు

(19-వ పేజీ తరువాయి)

నుంచి "శ్లేష్మంలోపడ్డ ఈగ" అని పిలుస్తూ వచ్చారు. ఆ మాటకు నాకు నవ్వొచ్చింది. అప్పటికీ ఎప్పటికీ కూడ అదేనేమో నా పేరు అనిపిస్తుంది. ఒక సిల్కులాల్చీ కుర్రాడు తన సరదాలో నన్ను "నూతిలో కప్ప" అన్నాడు నేను ఆఫీసు కాగితాల్లో మునిగివుండడం చూసి, "నీది ఓ బ్రతుకేనా" అని నన్నుద్దేశించి ఎవరో ఒక కుర్రాడు కవిత్వం అల్లాడుట. ఆ కవిత్వమేమిటో నేను వినలేదుగాని, నిజంగా ఏడుపొస్తూంది.

ఇంతకీ నా పేరేమిటో చెప్పరూ? నాకు జ్ఞాపకం లేదు!! వెనకటి కొక చిన్న ఈగలా నేడీ చిన్నగుమాస్తా కాగితాలకట్టల్లో పడి పేరు మరచిపోయాడు. మా నాన్న అమ్మ కూడ పోయారు అడిగి తెలుసుకొందామంటే! మా ఆవిడ నా ఆయుస్సు తగ్గిపోతుందని పేరు చెప్పదు??

అయితే మీకు తెలిసినది ఒక్క 'గుమాస్తా' అనే పేరేనా! ఎవరూ, నా పేరు, నిజమైన అసలు పేరు చెప్పరూ? నా పూర్తిపేరు మీకు తెలీదూ' నీ పూర్తి పేరు మాకు తెలియడం ఎందుకంటున్నారా? అయితే నేనొక్క గుమాస్తా పేరు ధరించడానికే పుట్టానా? నేను 'కారణజన్ముడనా' మీ అభిప్రాయం? ఏమిటీ దారుణం! ఏమిటీ ఘోరకలి!! నేను లంచగొండినంటున్నారా! నా పేరు "లంచగొండా?"—నేను బ్రతికేది ఎట్లా; పూర్తిగా శావనీయరేం-సగం సగంచంపుతారేం?

నా దుర్భర సమస్యలతో నన్ను [illegible]కరంగా వర్ణిస్తారేం? బాబూ నన్ను గురించి ఇక రాయకండి పుణ్య ముంటుంది! గురించి ఇక రాయకుండావుంటే వచ్చే జన్మలో కూడా మీకు కృతజ్ఞుడుగా వుంటాను – అథవా ఏ గవర్నరుగానో మీ కడుపున పుట్టటానికి ప్రయత్నిస్తాను. ఇదుగో చూశారా, బాధలతో శరీరం ఎట్లా తూట్లు పడిపోయిందో! నన్ను ఇంకా ఇంకా వాస్తవంగా చిత్రించి, వర్ణించి నన్ను చీలికలు పేలికలు చేయకండి – మీకెన్ని కథలకి నేను ఉపయోగపడలేదు గనక? ఇంక నన్ను దయదల్చి వదిలెయ్యండి —దయతో కొత్త నా పేరు ఏమిటో చెప్పండి? త్వరగా చెప్పండి? మళ్లీ ఆఫీస్ టైమ్ అవుతూంది. ★

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St Madras.